స్లాబ్ దశలో పంచాయతీ భవనాలు

- ఐదు గ్రామాల్లో నూతన భవనాల నిర్మాణం
- కాపుగల్లులో స్థలం కొరత

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండ, తొగర్రాయి, చిమిర్యాల, రెడ్లకుంటతో పాటు మంగళితండాలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఒక్కో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షల చొప్పున ఉపాధి హామీ నిధులు మంజూరయ్యాయి. గత ఏడాది డిసెంబర్ 15న ఎమ్మెల్యే పద్మావతి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రస్తుతం నిర్మాణ పనులు స్లాబ్‌దశకు చేరుకున్నాయి.

కొత్త గ్రామ పంచాయతీకి సైతం..

కాగా, గుడిబండ, తొగర్రాయి, చిమిర్యాల, రెడ్లకుంటలో గ్రామ పంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరాయి. దీంతో వర్షాకాలంలో కార్యాలయాల్లోని ఫైళ్లు తడవడంతో పాటు సిబ్బంది కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది. అదేవిధంగా నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన మంగళితండాలో కూడా పంచాయతీ కార్యాలయం లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నూతన పంచాయతీ భవన నిర్మాణాలు నిర్మించాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా, నూతన భవనాలు నిర్మిస్తున్నారు. భవనాలు అందుబాటులోకి వస్తే ఇబ్బందులు తప్పనున్నాయని పంచాయతీ సిబ్బందితో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాపుగల్లులో స్థలం లేక..

కాపుగల్లు పంచాయతీ భవనం కూడా శిథిలావస్థకు చేరడంతో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. కానీ భవనం కట్టేందుకు స్థలం లేకపోవడంతో అక్కడ పనులు ప్రారంభించలేదు. దాతలు ముందుకొచ్చి స్థలాన్ని విరాళంగా ఇస్తే భవన నిర్మాణం చేపడుతామని అధికారులు అంటున్నారు.


గుడిబండలో స్లాబ్‌దశకు చేరుకున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణం


తొగర్రాయిలో..

ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేస్తాం



కోదాడ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న ఐదు గ్రామ పంచాయతీ భవనాల పనులు ప్రస్తుతం స్లాబ్ దశకు చేరుకున్నాయి. పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ఏప్రిల్ చివరి నాటికి అందుబాటులోకి తెస్తాం

– జి.రాము, పీఆర్ ఏఈ, కోదాడ

నరేంద్రమోదీ పాలనలో దేశం అభివృద్ధి

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి


పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి

గరిడేపల్లి : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశం అభివృద్ధి చెందుతోందని బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 60 కుటుంబాలు చల్లా శ్రీలతారెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆమె పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మోదీ పాలన, బీజేపీ సిద్ధాంతం నచ్చి వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. కాగా, కాంపాటి రాజు, కాంపాటి లీల, కడప చంద్రకళ, సైదులు, రాములు, రామచంద్రయ్య, సుశీల, బాలు, అరుణ్‌కుమార్, సంపత్, సంతోష్, మహేష్, సునీత తదితరులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, జనగల శ్రీనివాస్, చిత్తలూరి సోమయ్య, సుందరి రమేష్, సాగర్‌రెడ్డి, మన్నెం మట్టారెడ్డి, మలిగంటి శ్రీను, రాధాకృష్ణ, గంగాధర్, బుడిగ వెంకన్న, జనార్దన్ రెడ్డి, తాళ్ల నరేష్, నర్సింగ్ వినయ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాస్టిన్ సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక


రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

మునగాల : తెలంగాణ రాష్ట్ర మాస్టిన్ సంఘం రాష్ట్ర నూతన కమిటీని శనివారం మునగాల మండల కేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగెల్లి నరసయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పొన్నాల అంజి, కార్యదర్శిగా ఇటికాల మధు, రాష్ట్ర అధికార ప్రతినిధిగా నాగెల్లి రాములు, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నాగెల్లి రాజు, కోశాధికారిగా నాగెల్లి గోపి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్‌గా బత్తిని సతీష్, ప్రచార కార్యదర్శిగా నాగెల్లి చిరంజీవిని ఎన్నుకున్నారు. కాగా, నాగెల్లి పార్థసారధి, పొన్నాల ప్రవీణ్‌ను రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నట్లు అధ్యక్షుడు నరసయ్య తెలిపారు. కార్యక్రమంలో మునగాల మండల అధ్యక్షుడు దర్శనం గోపి, ఉపాధ్యక్షుడు దర్శనం వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం


సాగర్ సిమెంట్స్ పరిశ్రమలో పాల్గొన్న ఉద్యోగులు, కార్మికులు

మఠంపల్లి : మండలంలోని పెదవీడు, సాగర్ సిమెంట్స్ పరిశ్రమ కాలనీలో పరిశ్రమ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ వీపీ ఎం.వీ రమణమూర్తి మాట్లాడుతూ.. నీటి వినియోగాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూగర్భ జలాలను పెంచేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. అనంతరం ప్లాంట్ మేనేజర్ లింగమూర్తి మాట్లాడుతూ.. గ్లోబల్ వార్మింగ్, మంచుకొండలపై మొక్కల సంరక్షణపై వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ పర్యావరణ అధికారి నాగేశ్వరరావు, హెచ్‌ఆర్ మేనేజర్ హేమంత్‌కుమార్, పరిశ్రమ ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ


చిలుకూరు : ఫాదర్ అబ్రహం అందజేసిన బహుమతులతో విద్యార్థులు


నేరేడుచర్ల : చిల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : మండలంలోని చిల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులు రమావత్ దిప్లానాయక్, ఉపాధ్యాయులు మూలగుండ్ల వెంకట్‌రెడ్డి, వర్కర్లు శ్రీను, రాములమ్మ తదితరులు ఉన్నారు.

సీతారాంపురంలో..

చిలుకూరు : మండలంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు చర్చి ఫాదర్ అబ్రహం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్రి సైదమ్మ, ఉపాధ్యాయులు కె.సూక్యా తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్


లక్ష్మమ్మ

చిలుకూరు : మండలంలోని మిట్స్ కళాశాల ఆవరణలో గల బీసీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ బాసిరెడ్డి లక్ష్మమ్మకు తిరుపతిలోని శ్రీమహిళా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. ఏ స్టడీ ఆన్ పేరెంటింగ్ స్టైల్స్ స్టడీ హాబిట్స్ అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం డాక్టరేట్ అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఆమెను ఉపాధ్యాయులు అభినందించారు.

చిలుకూరు ఎంపీఓగా నరసింహారావు



చిలుకూరు : చిలుకూరు మండల నూతన మండల పంచాయతీ అధికారిగా (ఎంపీఓ) ముక్కపాటి నరసింహారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా ములుగు మండల ఎంపీఓగా పని చేసిన ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ గిరిబాబు, సూపరింటెండెంట్ ప్రతాప్, గ్రామ కార్యదర్శులు, సిబ్బంది.. ఆయనకు అభినందనలు తెలిపారు.

ఆలయానికి ఇత్తడి తొడుగు బహూకరణ


ఇత్తడి తొడుగు ఏర్పాటు చేయించిన అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయ దర్వాజకు రూ. 80 వేల విలువ గల ఇత్తడి తొడుగును తన అమ్మమ్మ- తాత మంత్రిప్రగడ నర్సింహారావు- తాయమ్మ, తల్లిదండ్రులు దేశ్‌ముఖ్ లక్ష్మీనర్సింహరావు- నాగలక్ష్మి జ్ఞాపకార్థం దేశ్‌ముఖ్ నారాయణరావు- దివ్యజ్యోతి దంపతులు అందజేసినట్లు అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు తెలిపారు. శనివారం మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, కుటుంబసభ్యులు ఆలయంలో పూజలు నిర్వహించారు.

నేడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ సంస్మరణ సభ

కోదాడ : బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి చిన్న వయస్సులోనే దేశం కోసం ప్రాణాలు అర్పించిన దేశభక్తులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల సంస్మరణ సభను కోదాడలోని ఎంఎస్ కళాశాలలో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రజాచైతన్య వేదిక నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యువకులు, దేశ భక్తులు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు రాయపూడి చిన్ని, పందిరి నాగిరెడ్డి, డీఎస్. స్వామి కోరారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులకు బంగారు పతకాలు


ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో జయ పాఠశాల ప్రిన్సిపాల్

కోదాడ : యూనిఫైడ్ కౌన్సిల్ గత నెలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ లెవల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షలో కోదాడలోని జయ పాఠశాలలో 5 నుంచి 10 తరగతులకు చెందిన విద్యార్థులు 17 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ చిలువేరు వేణు తెలిపారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు ప్రత్యేకంగా అభినందించారు.

త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సేవా సమితి అధ్యక్షుడు, డాక్యుమెంటు రైటర్స్

కోదాడరూరల్ : పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భగవద్గీత వచనాలను జోడించి అందరికి అర్థమయ్యేలా సరళమైన భాషలో ఈ క్యాలెండర్ రూపొందించామని తెలిపారు. కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ల సంఘం అధ్యక్షుడు కొండా శివరామకృష్ణారెడ్డి, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, జాస్తి శివరామకృష్ణ, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, సత్యనారాయణ, మురళీకృష్ణ, శ్రీకాంత్, మల్ల య్య తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

మునగాల : వరికోతలు ప్రారంభమైనందున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సమర్థంగా నిర్వహించాలని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు సూచించారు. శనివారం మునగా తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలపై సోమవారం వరకు తుది జాబితా తయారు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతంపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీన దయాళ్, మండల వ్యవసాయాధికారి బుంగా రాజు, ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్, ఐకెపీ ఏపీఎం నాగెల్లి నగేష్, వ్యవసాయ విస్తరణాధికారులు రేష్మ, భవాని, నాగు, సహకార సంఘాల సీఈఓలు బసవయ్య, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన శునకానికి శస్త్రచికిత్స


కుక్కకు శస్త్ర చికిత్స చేస్తున్న డాక్టర్ పెంటయ్య

కోదాడరూరల్ : కారు ప్రమాదంలో గాయపడిన శునకానికి కోదాడ ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య శస్త్రచికిత్స చేశారు. పట్టణానికి చెందిన అనంతారపు లక్ష్మి పెంపుడు కుక్క కాలిపై గుర్తుతెలియని కారు వెళ్లడంతో తీవ్రంగా గాయపడి కాలు విరిగింది. కుక్కను పశువైద్యశాలకు తీసుకురాగా పరీక్షించిన డాక్టర్ పెంటయ్య శస్త్ర చికిత్స చేసి సిమెంటు కట్టు వేసి పంపించారు. సిబ్బంది రాజు, చంద్రకళ, వెంకన్న ఉన్నారు.

జర్నలిస్టుపై అక్రమ కేసు ఎత్తివేయాలి

హుజూర్‌నగర్ : మఠంపల్లి మండలంలో జర్నలిస్టుపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కోల నాగేశ్వరరావు, డి.రాజారమేష్, టి.రమేష్ రెడ్డి, ఎ.వెంకటేష్ కోరారు. ఈమేరకు శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మఠంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో గల మండలంలోని భూముల రికార్డులను ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా స్కాన్ చేస్తున్నారనే సమాచారం మేరకు విధి నిర్వహణలో భాగంగా వీడియోలు తీసిన రిపోర్టర్‌పై అక్రమ కేసు పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీనివాస్, జానీపాషా, శేషంరాజు, నాగుల్ మీరా, పి.నరేష్, వెంకట్ రెడ్డి, రమేష్, టి.వెంకన్న, టి.నరేష్, లక్ష్మణ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల కేసులో మరొకరి అరెస్ట్

హుజూర్‌నగర్ : యువతిని లైంగికంగా వేధించిన కేసులో పోలీసులు మరొకరిని అరెస్టు చేశారు. శనివారం హుజూర్‌నగర్‌లోని సీఐ కార్యాలయంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను సీఐ చరమందరాజు వెల్లడించారు. హుజూర్‌నగర్‌లో ఈనెల 18న ఓ యువతిని బలవంతంగా కారులో తీసుకెళ్లి లైంగికంగా వేధించి, కొట్టి బెదిరించిన కేసులో శుక్రవారం పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరొక నిందితుడు లచ్చిమళ్ల హరీష్‌ను ఇంట్లో శనివారం అరెస్ట్ చేసి విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని, అతనిని కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ముగ్గురి అరెస్ట్

అనంతగిరి : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ సంఘటన అనంతగిరి మండలంలోని గోండ్రియాల శివారులో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గోండ్రియాల గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న వారిలో ముగ్గురిని అదుపులోకి తీసుకోగా తొమ్మిది మంది పరారీలో ఉన్నారు. హుజూర్‌నగర్, లకారం, గోండ్రియాల, కోదాడకు చెందిన వారు పేకాట ఆడినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.17,910 నగదు మూడు సెల్‌ఫోన్లు, ఒక డ్రైవింగ్ లైసెన్స్, రెండు పాన్‌కార్డులు స్వాధీనం చేసుకొని, వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎమర్జెన్సీని తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

నేరేడుచర్ల : రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ ఆరోపించారు. శనివారం టీఆర్ఎస్‌వీ రాష్ట్ర కమిటీ పిలుపు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో టీఆర్ఎస్‌వీ నేతలను నేరేడుచర్ల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో రమావత్ అశోక్, మహేష్ ఉన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తి ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో సాక్షి దినపత్రికలో ‘సర్వారంలో తాగునీటికి తిప్పలు’ అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు పంచాయతీ కార్యదర్శి పోలగాని గురవయ్య స్పందించారు. శనివారం నార్ల వెంకయ్య బజార్‌లో పంచాయతీ సిబ్బందితో పైప్ లైన్లు వేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు.

పేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న ఎర్నేని బాబు

కోదాడరూరల్ : రంజాన్ పండుగను ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని బాబు అన్నారు. రంజాన్‌ను పురస్కరించుకొని శనివారం కోదాడ పట్టణంలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం సభ్యులు శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావు.. పేద ముస్లిం మహిళలకు ఎర్నేని బాబు చేతుల మీదుగా చీరలు అందజేశారు. కార్యక్రమంలో లైటింగ్ ప్రసాద్, పోటు కోటేశ్వరరావు, హనుమంతరావు, శ్రీనివాసరావు, కుమార్, సుల్తానా, గౌషియాబేగం ఉన్నారు.

ఉత్తీర్ణత సాధించిన న్యాయవాదులకు అభినందన

హుజూర్‌నగర్ : బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించే ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్‌లో జూనియర్ న్యాయవాదులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి అన్నారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన హుజూర్‌నగర్ కోర్టు జూనియర్ న్యాయవాదులు తెప్పని శ్రీలక్ష్మి, దాసరి మోహన్, పెండెం సాయి, జుట్టుకొండ సంధ్య, భూక్య నాగరాజు, భూక్య మహేష్‌ను శనివారం హుజూర్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన అభినందించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్ఎస్ఆర్, కె.శ్రీనివాసరావు, కె.బాలకృష్ణ, రవికుమార్, రాఘవరావు, జె.నాగేశ్వరరావు, యాదగిరి, అంజయ్య, రమణారెడ్డి, రేణుకాదేవి, దీపిక తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని తమ్మరలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ రూరల్ ఏఈ సైదా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, పరిశ్రమల నిర్వాహకులు, ప్రజలు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి

మోతె : రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకుడు మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోతె మండల కేంద్రంలో జరిగిన డీవైఎఫ్ఐ ఐదవ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల బడ్జెట్‌లో యువజన సంక్షేమానికి ప్రభుత్వం మొండిచేయి చూపిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగు మధు, రైతు సంఘం నాయకులు నాగం మల్లయ్య, శ్రీనివాస్, శీలం సతీష్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ప్రజలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ దాసరి సంజీవయ్య కోరారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను, ఉపాధి హామీ పథకం కింద మన్నెం సరిత నిర్మిస్తున్న పశువుల కొట్టం పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత వేసవిలో కూలీలు సమయ పాలన పాటించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి ఎలకా ఉమారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న హుజూర్‌నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

హుజూర్‌నగర్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హుజూర్‌నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం అసోసియేషన్ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ : ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల హర్షిస్తూ శనివారం మండలంలోని వేపలసింగారంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్షుడు అశోక్‌కుమార్, నాయకులు విజయ్‌కుమార్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం


నేరేడుచర్ల : జడ్చర్ల- కోదాడ రహదారిపై రాస్తారోకో చేస్తున్న అసంఘటిత రంగ కార్మికులు

నేరేడుచర్ల : కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు బయలుదేరిన అసంఘటిత రంగ కార్మికులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం నేరేడుచర్లలోని కోదాడ- జడ్చర్ల జాతీయ ప్రధాన రహదారిపై భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, భవ న నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్‌కె సత్తార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి గుంజ రవీందర్, నాయకులు సైదా, సత్యం, రామారావు, నరేష్, కొండలు, తదితరులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

మఠంపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులకు రావాల్సిన 6 నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్ మియా కోరారు. ఈమేకు ఈనెల 25న తలపెట్టిన చలో హైదరాబాద్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆసంఘం నాయకులతో కలిసి మఠంపల్లి ఎంపీడీఓకు శనివారం వినతి పత్రం అందజేశారు. సంఘం మండల అధ్యక్షుడు సైదానాయక్, నాయకులు గురువారెడ్డి, బాలసైదా, సైదులు తదితరులు ఉన్నారు.

ప్రజాసంఘాల నాయకుల అరెస్టు సరికాదు

గరిడేపల్లి : ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి నిర్వహించ తలపెట్టిన నేపథ్యంలో హైదరాబాద్‌కు వెళ్లకుండా ప్రజాసంఘాల నాయకులను శనివారం గరిడేపల్లిలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు యాకూబ్ మాట్లాడారు. అరెస్టయిన వారిలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, భిక్షం, సుధాకర్, బి.శ్రీనివాస్, కోటేశ్వరరావు, వెంకన్న పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేవరకూ ఉద్యమం

హుజూర్‌నగర్ : కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకూ ఉద్యమం ఆగదని సీఐటీయూ నాయకుడు వై.సోమయ్య, ఎస్.శ్రీను అన్నారు. శనివారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. వారు మాట్లాడుతూ.. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నాకు వెళ్లే కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నాయకులు జయకృష్ణ, పద్మ, ముస్తఫా, రాంబాబు, అంజయ్య, నరసింహారావు, శాంతయ్య, వీర నాగేశ్వరరావు, నరేష్, గోపి, సైదులు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మేళ్లచెరువు : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు కోరారు. ఈమేరకు శనివారం సీపీఎం ఆధ్వర్యంలో మేళ్లచెరువు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గుండు సైదులు, వెంకటేశ్వర్లు, అశోక్, ఆదినారాయణ, అంజి, భాస్కర్, నరేష్, శంభయ్య, శ్రీను, రాజేష్, సామేలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

నేరేడుచర్ల : స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి అన్నా రు. శనివారం నేరేడుచర్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మున్సిప ల్ కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసినప్పటికీ ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.

స్వేరోస్ మండల అధ్యక్షుడిగా మోహన్‌కుమార్

మునగాల : మండల కేంద్రంలోని పబ్లిక్ స్కూల్ ఆవరణలో శనివారం స్వేరోస్ మునగాల మండల నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి చడపంగు నాగార్జున సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కలకోవ గ్రామానికి చెందిన గద్దల మోహన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఇంటూరి హుస్సేన్, బాలెబోయిన నాగేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దేవరంగుల రామకృష్ణను ఎన్నుకున్నారు. బీఎస్పీ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు మాతంగి ఏసుబాబు, పాత కొట్ల శ్రీను, దైద సురేందర్, లంజేపల్లి కోటయ్య, ఈరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శనివారం కోదాడ పట్టణానికి చెందిన గన్నపురెడ్డి యశ్వంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చలిగంటి రామారావు, వేమూరి కృష్ణ, మామిడి రామారావు, సిలివేరు నరసింహారావు, కలకోట జానకిరామిరెడ్డి, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ..

కోదాడ మండలం మొగలాయికోట గ్రామానికి చెందిన సింగారెడ్డి మోహన్‌రెడ్డి, వాచేపల్లి భవ్య పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు, అనాథలు, మానసిక వికలాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

క్రీడాకారుడికి ఆర్థికసాయం

హుజూర్‌నగర్ : రాష్ట్ర, జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపిన కాంపాటి గోపికి శనివారం హుజూర్‌నగర్‌లో ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను, సభ్యులు సులువ చంద్రశేఖర్, కె.లక్ష్మణ్, వి.కృష్ణ, సంపత్‌కుమార్, శివ శంకర్, రమేష్, శివ, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.